## అత్యాచారం, ఫోక్సో కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలుశిక్ష

### రూ.5 వేలు జరిమానా

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అత్యాచారం, ఫోక్సో కేసులో నిందితుడికి ఏడేళ్ళ కఠిన కారాగార జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి తీర్పు వెల్లడించినట్లు ఏసీపీ దేవారెడ్డి తెలిపారు. మంగళ వారం ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని గాడిచెర్లపల్లికి చెందిన అక్కరాజుల మల్లయ్య(70) 7ఏళ్ల పాపను ఇంటికి తీసుకెళ్లి శారీరకంగా హింసించి పాపతో అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక తల్లిదండ్రులు 2018 సెప్టెంబర్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అప్పటి సిఐ నందీశ్వర్‌రెడ్డి కేసునమోదుచేయగా ఏసీపీ రామేశ్వర్ దర్యాప్తుచేసి అక్కరాజుల మల్లయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు విచారణ అనంతరం ఇరువురి వాదనలు విన్న తర్వాత నిందితునికి ఏడేళ్ల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు ఆయన వివరించారు. కేసు విచారణ చేసిన పోలీసు అధికారులను సీపీ శ్వేత అభినందించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## గిరిజన గురుకులాల్లో టీచర్ల ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణఖేడ్, జూన్ 27 (ప్రభాతవార్త):** గిరిజన గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న జేఎల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు ఔట్ సోర్సింగ్ పద్ధతిపై భర్తీ చేయనున్నట్లు సంగారెడ్డి జిల్లా గిరిజన గురుకుల ఆర్సీఓ కళ్యాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో జేఎల్ మరియు పీజీటీ, టీజీటీ, పీఈటీ,ఆర్ట్ (క్రాఫ్టు మొత్తం పోస్టులు కలుపుకుని 37 పోస్టులు ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఆసక్తిగల వారు వచ్చేనెల 5వ తేదీలోగా ఆయా గిరిజన గురుకులాల్లో దరఖాస్తులు చేసు కోవాలని, పీజీ మరియు బిఈడ్ ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు 7.7.2023న ఇంటర్వ్యూ ఉంటుందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని టీటీడబ్ల్యూఆర్ ఐఐటీ స్టడీ సెంటర్, మానస హిల్స్ రాజేంద్రనగర్ జిల్లా నందు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావలని ఆమె సూచించారు. బాలికల విద్యాలయాల్లో మహిళలకుమాత్రమే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు డెమో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మిగతా వివరాలకు సెల్‌నెం. 8333925393కు సంప్రదించాలని అన్నారు.



కుంకుమార్చన చేస్తున్న మహిళలు

## శ్రీరుక్మిణి పాండురంగస్వామికి ప్రత్యేక పూజలు

**మర్కుక్, జూన్ 27 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని భవానంద పూర్‌లోగల శ్రీ పాండురంగ ఆశ్రమంలో 92వ ఆశాడి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళ వారం శ్రీ రుక్మిణి పాండురంగ స్వామికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే భవాని రామలింగేశ్వర స్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి మాతకు కుంకుమార్చన, పుష్పార్చన, శ్రీ భవాని శంకరులకు శత రుద్రాభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు కుంకుమార్చనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## కొనసాగుతున్న భూనిర్వాసితుల దీక్ష

### - మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలు



అవుసులోనిపల్లి వద్ద దీక్షలో కూర్చున్న భూనిర్వాసితులు

**వర్గల్, జూన్ 27 (ప్రభాతవార్త):** మండలంలోని అవుసులోనిపల్లిలో కొనసాగుతున్న భూనిర్వాసితుల దీక్ష మంగళవారం 5వ రోజుకు చేరు కుంది. ఈ దీక్షకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆంక్షరెడ్డి మాట్లాడుతూ టిఎస్ఐసిలో భూములు కోల్పో యిన భూనిర్వాసితుల నుండి కుప్పలు కుప్పలుగా దరఖాస్తులు వస్తు న్నాయని, వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తా మని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రైవేట్ కంపెనీల పేరుతో భూములు లాక్కొని రైతుల పొట్ట గొడుతుందని అన్నారు. రైతులకు అన్యాయం చేసిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి రైతుల నుండి లాక్కున్న భూములను రైతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వైస్ చైర్మనన జాకీర్, వర్గల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నాల రాజశేఖర్‌రెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షుడు గజ్వేల్ కిషన్, మాజీ ఎంపిపి మోహన్, గోవర్ధన్‌రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, గుర్రాల యాదయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### -మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త



కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, జూన్ 27 ప్రభాతవార్త:** ఆర్య వైశ్యుల సంక్షేమార్థం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బొర్లెపు శ్రీనివాస్‌గుప్త అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్య వైశ్య కార్పొరేషన్ అంశాన్ని ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపరచినప్పటికీ ఇంత వరకు కార్యరూపం దాల్చలేదని అన్నారు. మరలా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే ఆర్య వైశ్య సంఘం ఏర్పాటు చేయడం వీలు కాదు కావున ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే ఆర్య వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి పెద్దమొత్తంలో నిధులు మంజూరు చేసి బీద ఆర్య వైశ్యులను లబ్ధి చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తొడుపు నూరి శ్రీవరామకృష్ణ గుప్త, కోశాధికారి పల్లెర్ల రవీందర్‌గుప్త, గౌరవ అధ్యక్షులు సూదం మల్లేశంగుప్త, అదనపు కార్యదర్శి పురం వెంకట నారాయణగుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యం పుండరీకంగుప్త, ఉపాధ్యక్షులు పైడి శ్రీధర్‌గుప్త, పీఆర్‌వో మాదంశెట్టి వెంకటేశంగుప్త, అదనపు పీఆర్‌వో బెజుగం శంకర్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## రామాయపల్లిలో అనుమతి లేని పాఠశాల సీజ్

**వెల్దుర్తి, జూన్27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామాయపల్లి గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా విశ్వ వాణి ప్రైవేట్ పాఠశా లను నడుపుతున్నారని నోడల్ అధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు సాంబయ్య జిల్లా అధికారుల ఆదేశానుసారం మంగళవారం తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో పాఠశాలకు సంబం ధించిన ఎలాంటి అనుమతులు లేవని, పాఠశాల రికార్డులు, సరైన వసతులు లేవని విచారణలో ధీవీకరించారు. ప్రభుత్వ అనుమతులు లేని పాఠశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలల్లో తల్లిదండ్రులు విద్యార్థులు చేర్పించవద్దని సూచించారు.



అనుమతి లేని పాఠశాలను పరిశీలిస్తున్న నోడల్ అధికారి సాంబయ్య

## మారుమూల ప్రాంతాలకు రెడ్‌క్రాస్ సేవలు విస్తరించాలి

### ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ అధ్యక్షుడు, కలెక్టర్ రాజర్షిషా

**రామాయంపేట, జూన్ 27, ప్రభాతవార్త :** మారుమూల ప్రాంతాలకు రెడ్‌క్రాస్ సేవలను విస్తరించాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ అధ్యక్షుడు, కలెక్టర్ రాజర్షిషా అన్నారు. నేడు నూతనంగా ఎన్నుకోబడిన మెదక్ రెడ్‌క్రాస్ కమిటీ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అలాగే రక్తనిధి కేంద్రాన్ని,వృద్ధాశ్రమం, ఇతర సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి పక్కా భవనానికి ఒక ఎకరం స్థలం కేటాయించాలని మెదక్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి కలెక్టర్‌ను కోర డం జరిగింది. అలాగే ప్రస్తుతం కలెక్టరేట్‌లో తమకు కేటాయించిన మూడో అంతస్తులోని 301 రూమును ఇప్పించాలి కోరగా నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఒక రూమును కేటాయిస్తానని సభ్యు లకు ఆయన హామీ ఇచ్చారు. రక్తనిధి కేంద్రాన్ని, వృద్ధాశ్రమాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తానని కలె క్టర్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. రెడ్ క్రాస్ సభ్యులు కలెక్టర్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది. రాష్ట్ర మేనేజింగ్ కమిటీ మెంబర్ సింగం శ్రీనివాస్‌రావు భవిష్యత్తులో రక్తనిధి కేంద్రం, మొబైల్ వ్యాన్‌కు ప్రతిపాదనలు కలెక్టర్‌కు వివరిం చడం జరిగింది.



నూతనంగా ఏర్పడిన రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గంతో కలెక్టర్ రాజర్షిషా

నూతన సభ్యుల చేరికకు కమిటీ సభ్యులు కృషిచేయాలని కోరారు. తర్వాత అదనపు కలెక్టర్‌లు ప్రతిమాసింగ్, రమేష్, ఆర్‌డివో సాయి రాం, ఎస్పీ శ్రీమతి రోహిణి ప్రియదర్శినిలను కలిసి సన్మానించి,సేవాకార్యక్రమాల నిర్వహణకు సహాయ సహకారాలను అందించాలని కోరారు. కార్యక్రమం లో వైస్ చైర్మెన్ పి.లక్ష్మణ్‌యాదవ్, కార్యదర్శి టి. సుభాష్‌చంద్రబోస్, కోశాధికారి డి.జి.శ్రీనివాసశర్మ, నిర్వహణ సభ్యులు ప్రభురెడ్డి, దేమె యాదగిరి, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, వి.దామో దర్‌రావు, ఎస్‌ఎల్‌వివి ప్రసాద్, డాక్టర్ గోవింద్, నవాజ్ పాల్గొన్నారు.

## మహిళా సంరక్షణ ఇంటికి శ్రీరామరక్ష

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ

**చిన్నకోడూరు, జూన్ 27, ప్రభాతవార్త :** మహిళా సంరక్షణ ఇంటికి శ్రీరామరక్ష అని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని అల్లిపూర్, మైలారం, చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామాలలో మంగళవారం మహిళలకు రుతు ప్రేమ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళల అరోగ్యమే ప్రభుత్వ ధ్యేయ మన్నారు. మంత్రి సహకారంతో మహిళలకు రుతు ప్రేమ కప్పులను అందించడం జరుగుతుందన్నారు. మహిళలు ప్యాడ్స్ వేల్ కప్పులు మాత్రమే వినియో గించాలన్నారు.ప్లాస్టిక్ వినియోగానికి పూర్తిగా దూరం ఉండాలన్నారు. స్టీల్ ప్లేట్లు, గ్లాసులు మాత్రమే విని యోగించాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు కీసర పాపయ్య, డాక్టర్ శాంతి, సర్పంచ్‌లు రాజా బాయ్, కవిత ఎల్లయ్య, స్వర్ణలత శ్రీనివాస్, ఎంపి టిసి లచ్చయ్య, సరిత పర్శరాములు, ఎపిఎం మహి పాల్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపివో సోమిరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ తదితరులు

### సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం

రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ అవు తున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ తెలి పారు. మండల పరిధిలోని మెలారంలో మంగళ వారం రైతుల ఖాతాలో రైతుబంధు డబ్బులు జమ చేస్తున్నందుకు సిఎం కెసిఅర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా అమె మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభు త్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. రైతుల కళ్ళల్లో అనందంచూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు పంట పెట్టు బడి కోసం రైతుబంధు పథకం అందిస్తున్న ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## కుటుంబ సమస్యలను రాజకీయం చేయొద్దు

**చేర్యాల, జూన్ 27, ప్రభాతవార్త :** ప్రతిపక్షాలు కుటుంబ సమస్యలను రాజకీయంగా వాడుకోవద్దని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ పి. వెంకట్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు శివగారి అంజయ్యలు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని ప్రతిపక్షాలు కట్టకట్టుకుని కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, కుటుంబ సమస్యలను రాజకీయానికి వాడుకోవడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తప్పుడు ప్రకటనల ద్వారా ముత్తిరెడ్డిపై బురదజల్లె ప్రయత్నం చేస్తున్నాడని తన తీరును మార్చుకోవాలన్నారు. చేర్యాల ప్రాంతానికి తీరని ద్రోహం చేశాడని, నియోజకవర్గం పోవడానికి అసలైన కారకుడన్నారు. బిఆర్ఎస్ పార్టీ గురించి కాని ఈ ప్రాంతం గురించి కాని కొమ్మూరికి మాట్లాడే హక్కులేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యాట బిక్షపతి, బూరగోని తిరుపతిగౌడ్ రామగళ్ళబాబు,మల్లిగారి నర్సింహులు, బుడిగే శ్రీను, ఎఎంసి డైరెక్టర్లు జిల్లా రాజేశం, బుట్టి ఆగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం : డిఎం వెంకటేశ్వర్లు

**హుస్నాబాద్, జూన్ 27, ప్రభాతవార్త :** రక్తదానం మరొకరికి ప్రాణదానం అని హుస్నాబాద్ బస్‌డిపో మేనేజరు వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం బస్‌డిపోలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో 70 మంది డ్రైవర్లు, కండక్టర్లతో పాటు కార్మికులు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానంచేస్తే ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి ప్రాణం పోసినవారవుతారన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో బస్ డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

**కొండపాక, జూన్ 27, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్య లను పరిష్కరించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపిడిఓ రాంరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు అమ్ముల బాల్‌నర్సయ్య మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానన్ని ద్ధు చేయాలని, కార్మికులకు రూ॥ 26 వేతనం చేల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాధబీమా కల్పించాలని, సాధారణ మరణానికి రూ॥ 30వేలు చేల్లించాలన్నారు. కార్మికులకు సబ్బులు, నూనెలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో జూలై 6 నుండి సమ్మె బాట పట్టనున్నట్లు ఆయన ప్రభుత్వన్ని హెచ్చరించారు.

## విద్యుత్ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఇ

**మెదక్ అర్బన్, జూన్27 ప్రభాతవార్త:** ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడం, ఈదురుగాలులు వీస్తున్నందున విద్యుత్ విషయంలో రైతులు, ఇతర గృహ విద్యుత్ వినియోగదారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జానకిరాములు తెలిపారు. జిల్లాలోని ఆయా పట్టణాలు, గ్రామాల్లోని ఇళ్లల్లో, పొలాల వద్ద విద్యుత్ పరికరాలను తడిచేతితో తాకరాదన్నారు. అలాగే విద్యుత్ పోల్స్‌ను కూడా ఎవరూ ముట్టుకో వద్దన్నారు. ఇటీవల చాలా మంది రైతులు గ్రామాల్లో, పొలాల్లో తెలిసీ తెలియక సరైన జాగ్రత్తలు తీసుకోకుండా లైన్లకు, ట్రాన్స్‌ఫార్మర్లకు తగిలి మృత్యువాత పడుతున్నారని ఎస్ఈ జానకిరాములు పేర్కొన్నారు. రైతులు ఎవరూ తొందర పడి కరెంట్ వైర్లు, లైన్లు తాకరాదన్నారు. జిల్లాలో ఎక్కడైనా కరెంట్ తీగలు తెగిపడినా, ఏదైనా ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్లు ఉంటే వెంటనే ఆ ప్రాంతంలోని ఆఫీస్, లైన్‌మెన్, ఏఈలకు సమాచారం అందించాలన్నారు. ఈ విషయంలో ప్రజలు విద్యుత్ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

## గౌరవెల్లి నిర్వాసితులకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

**హుస్నాబాద్, జూన్ 27, ప్రభాతవార్త :** పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ రెడ్డి హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామం లోని ఉపాధికూలీలను కలుసుకుని వారితో కష్టనష్టా లను చర్చించారు.అనంతరం గౌరవెల్లి నిర్వాసితులు పోతారం(ఎస్) గ్రామ సమీపంలో గూడు ఏర్పాటు చేసుకున్న వారిని కలుసుకుని వారికి జరిగిన అన్యా యంపై చర్చించి రాష్ట్రప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని వ్యాఖ్యానించారు. రానున్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంఖాయమని, నిర్వాసితులకు న్యాయం చేస్తా మని భరోసా ఇచ్చారు. ప్రాజెక్టు భూనిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉన్న ఊరు కన్నతల్లిలాంటిదని, అలాంటి తల్లి



మాట్లాడుతున్న ప్రవీణ్‌రెడ్డి

ఊరును వదిలేయాల్సిన పరిస్థితి గుడాటిపల్లి గ్రామస్థు లకు రావడం బాధాకరమన్నారు. నిర్వాసితులకు ప్రభుత్వం నివేసన స్థలాలు, ఇళ్లు కట్టివ్వాల్సి ఉండ గా వారికి న్యాయం చేయకుండానే చేతులు దులుపు కుందని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి సమక్షంలో యువత కాంగ్రెస్‌లో చేరగా వారికి ఆయన కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,మైదంశెట్టి వీరన్న, ఆయామండలాల అధ్యక్షుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు నర్సరెడ్డి

## కార్యకర్తలు లేనిదే లీడర్లు లేరు

### డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

**కొండపాక, జూన్ 27, ప్రభాతవార్త :** కార్యకర్తలు లేనిదే లీడర్లు లేరని కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. మంగళవారం దుద్దెడలోని ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల కార్యకర్తల సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు జాకీర్ షరీఫ్‌లతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తల కష్టనికి పలితం దక్కుతుం దన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను

## ఒకేసారి చెల్లించాలి : తపస్



మాట్లాడుతన్న తపస్ జిల్లా నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, జూన్27 ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను ఒకేసారి చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అదిథి గృహంలో వారు మాట్లాడుతూ డీఏ బకాయిలను పీసీఎస్ ఉద్యోగులను 17 విడతలుగా చెల్లింపు ఉత్తర్వులు ఇవ్వడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడమే అన్నారు. పెండింగ్ పాత పీఆర్సీ ఏరియర్స్ 15 వాయిదాలు ఇప్పటికీ చెల్లించలేదని, బిల్లులన్నింటినీ వెంటనే చెల్లించాలన్నారు. నూతన పీఆర్సీ కమిటీని తక్షణమే నియమించాలని, ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించి నూతన డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్నా నేటికి పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. పాఠశాలలకు స్కావెంజర్స్‌ని వెంటనే నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా, మండల బాధ్యులు తిరునగిరి నర్సింలు, మాధవరెడ్డి, నవీన్‌కుమార్, రమేష్, మధు, మోహన్, సిద్ధు, ఆంజనేయులు, సాయిలు, యాదగిరి, దేవేందర్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే బిజెపి ధ్యేయం

### -హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి

**హుస్నాబాద్, జూన్ 27, ప్రభాతవార్త :** పేదల సంక్షేమమే బిజెపి ధ్యేయం అని హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. మంగళవారం ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యం లో శక్తి కేంద్ర ఇంచార్జ్ రాంప్రసాద్,బిజెవైఎం అధ్యక్షుడు లింగారెడ్డి ఆధ్వ ర్యంలో 7వ బూత్‌లో ప్రధాని మోడీ 9 సంవత్సరాలు నిండిన నేపథ్యం లో ఇంటింటికి బిజెపి కార యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల,పార్టీ జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్,నాయకులు వేణుగోపాల్‌రావు,సతీష్,తోట స్వరూప,కందుకూరి సతీష్,సమ్మయ్య,బొప్పిశెట్టి భీమేశ్వర్,ఆశాడపు శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

**పెద్దశంకరంపేట, జూన్ 27 ప్రభాతవార్త:**

పెద్దశంకరంపేట మండలం 161వ జాతీయ రహదారి కోలపల్లి టోల్‌గేట్ వద్ద సోమవారం రాత్రి నాందేడ్ నుండి డీసీఎంలో 47 దూడలు, నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం నుండి డీసీఎంలో హైదరాబాద్‌కు తరలిస్తున్న 26 దూడలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోలపల్లి టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద రాత్రి వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో నాందేడ్ నుండి డీసీఎం (ఎంహెచ్34బీజీ1989) వాహనంలో 47 దూడలు, సిర్గాపూర్ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న డీసీఎం (టీఎస్12యూఎన్2033)లో 26 దూడలను ఎలంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో వాహనాలతో పాటు పశువులను స్వాధీనం చేసుకొని డ్రైవర్లు ఇర్ఫానాఖాన్, మహ్మద్‌ను అదుపులోకి తీసుకొని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పశువులకు టేక్మాల్ మండలం వెల్పుగొండలోని గోశాలకు తరలించి కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.



అక్రమంగా పశువులను తరలిస్తున్న దృశ్యం

## సొంత పార్టీ కార్పొరేటర్లను గౌరవించని ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌లో ఉన్నారు



ఇంటింటికి బిజెపి కరపత్రాలను అందజేస్తున్న ఆదం విజయ్‌కుమార్

**ఆదం విజయ్‌కుమార్**

తార్నాక, జూన్ 27 ప్రభాతవార్త: సొంత పార్టీ కార్పొరేటర్లను గౌరవించని ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉన్నారని అలాంటి వారిపై ఎటువంటి చర్యలను సీఎం కేసీఆర్ తీసుకోవడంలేదని బిజెపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదం విజయ్‌కుమార్ ఆరోపించారు. మహా జనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి అధిష్ఠానం పిలుపుమేరకు మంగళవారం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మాణికేశ్వరీనగర్ బస్తీలో ఇంటింటికి బిజెపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 9ఏళ్లపాలనలో బిజెపి చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి సంక్షేమ పథకాలగురించి వివరించారు. ఈ సందర్భంగా ఆదం విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి నిధులు అందేలా చూసిన నాయకుడు నరేంద్రమోది అని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హామిలకే పరిమితమైపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు పి.రవిప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి కనకట్ల హరి, నియోజక వర్గం కన్వీనర్ కె.నాగేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాము వర్మ నాయకులు భరత్ ముదిరాజ్, కన్నం వేణు, మణిస్వామి గౌడ్, లక్ష్మణ్, చరణ్ రాజ్, శ్రీకాంత్, రాజు, సీనియర్ నాయకులు యాదయ్య, ఎల్లయ్య, ఎడ్లయ్య, ఈశ్వరయ్య, శ్రీనివాస్, పి.యాదగిరి, మహేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కేంద్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లాలి

**మేకల సారంగపాని**



అడ్డగుట్టలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాని,కన్నాభిరామ్

అడ్డగుట్ట, జూన్ 27 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్ర మోడి 9 సంవత్సరాల సుపరిపాలనలో సాధించిన విజయాలను ఇంటింటికి ప్రచారం చేయాలని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాని తెలిపారు. మంగళవారం అడ్డగుట్ట డివిజన్‌లోని తుకారాం గేట్ బూత్ నెం -16లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సి.హెచ్.కన్నాభిరామ్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు ఏ.మహేశ్ గౌడ్, బిజెవైఎం అధ్యక్షుడు గెల్లు ఉదయ్ యాదవ్‌లతో కలిసి ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడి చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సారంగపాని మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సాయి, నాయకులు రాజు,నరిసింహ్మా, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించేందుకు బస్తీ దావఖానలు

**ఎర్రోళ్ల శ్రీనివాస్**



7వ వార్డు గాంధీ నగర్‌లో బస్తీ దావఖాన ఏర్పాటుకు స్థలాన్ని పర్యవేక్షిస్తున్న మెడికల్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రిరాజశేఖర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,జూన్ 27 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అందు వల్ల ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు బస్తీ దావఖానాలను ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఇన్ ఫ్రస్ట్రక్చర్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్,మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ 7వ వార్డులోని న్యూ గాంధీ నగర్‌లో బస్తీ దావఖాన ఏర్పాటుకు స్థలాన్ని, భవనాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రజా ఆరోగ్యం కోసం బస్తీ దావఖానాలను నెలకొల్పడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులను కార్పోరేట్ ఆసుపత్రుల కంటే దీటుగా ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు ప్రభుత్వ అసుపత్రులను, బసిస్తీ దావఖానాల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు మాజీ బోర్డు సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ షర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి 12వ జాతీయ వివోనం మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్

సైఫాబాద్, జూన్ 27 ప్రభాతవార్త: వొవినం అసోసియేషన్ ఆఫ్ ఇండియా (విఎఐ) 12వ జాతీయ వివోనం మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ ఈ నెల 29వ తేదీ నుంచి జులై 2వ తేదీ వరకు రాంకోటిలో షాలిమార్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతాయని అసోసియేషన్ అధ్యక్షుడు డా.విష్ణు సహాయ్ తెలిపారు. మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు 600 మంది క్రీడాకారులు, 70 మంది అధికారులు 24 రాష్ట్రాల నుంచి వస్తున్నారని చెప్పారు. 29వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్సీ కల్వకుంట కవిత, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో వివోనం అసోసియేషన్ ఆఫ్ ఇండియా వియత్నాంలోని హెచ్‌సిఎంసిలో నవంబరు 21 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు జరిగే 7వ ప్రపంచ వొవినం ఛాంపియన్‌లో పాల్గొనేందుకు భారత వివోనం జట్టును ఎంపిక చేయబోతుందన్నారు. ఈ జాతీయ ఛాంపియన్‌షిప్‌ను మినీ సబ్ జూనియర్, సబ్ జూనియర్, జూనియన్, సీనియర్‌ల కోసం ఫైటింగ్ గ్రూప్ అండ్ పెర్ఫార్మెన్స్ ఈ వెంట్‌లో పురుష, స్త్రీల విభాగంలో నిర్వహిస్తామని, చాలా మంది అంతర్జాతీయ పతక విజేతలు కూడా ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని ఆయన వివరించారు.

## ఘనంగా విఠలేశ్వర రథోత్సవ



విఠలేశ్వర రథోత్సవానికి మాజీ ఎంపి అంజన్నను ఆహ్వానిస్తున్న కమిటి ప్రతినిధులు జి.శంకర్‌యాదవ్,వి.పాండుయాదవ్‌లు

బేగంబజార్, జూన్ 27ప్రభాతవార్తం: శ్రీజంగల్ విఠోబా దేవాలయం వద్ద విఠలేశ్వర రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్,కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండు యాదవ్‌లు తెలిపారు.విఠలేశ్వర బాల భక్తసమాజ్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదిన ప్రారంభమై జూలై6వ తేది వరకు కొనసాగుతాయన్నారు. ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి పి.మాణిక్‌రావు,బొయిని వెంకటేష్‌యాదవ్,రాజుమహారాజ్‌లు కలిసి శాసనసభ్యులు టి.రాజాసింగ్,మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్‌లను కలిసి విఠలేశ్వర ఉత్సవాలకు విచ్చేయాలని ఆహ్వాన పత్రికను అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28వ తేదిన పంచామృతల అభిషేకం,హారతిపూజ,కలశస్థాపన,ఆఖండ దీపారాధన,ఇతర పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు.29వ తేదిన ఆషాడ శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజాదికాలను,ప్రసాద వితరణ,అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు.వచ్చేనెల6వ తేదిన ఆలయ ప్రాంగణం నుంచి పాండురంగ స్వామి,రుక్మిభాయిల గరుడ వాహనంపై శోభయాత్రను ఊరేగింపు ఉంటుందన్నారు. ఈకార్యమ్రంలో వివిధ పార్టీ లకు చెందిన ప్రజాప్రతినిధులు,భక్తులు పాల్గొంటారన్నారు.

## తెలంగాణ సాకారానికి అమరవీరుల త్యాగం మరువలేం

**తెలంగాణ పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త**



దేవిప్రసాద్‌కు తెలంగాణ ఉద్యమ వీర పురస్కారాన్ని అందించిన దృశ్యం

చిక్కడపల్లి, జూన్ 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాకారంకు తమ జీవితాలను పణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలను మరువలేమని తెలంగాణ పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. సిఎం కెసిఆర్ అమరవీరుల కుటుంబాలకు తగిన గుర్తింపు ఇచ్చారని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 'తెలంగాణ ఉద్యమ వీర పురస్కారాలు' ప్రదానోత్సవ సభ శృతిలయ ఆర్ట్స్ అకాడమి చైర్మన్ డాక్టర్ బి.భీమ్‌రెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి, మధుర గాయనీ ఆమని ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సీల్‌వెల్ కార్పొరేషన్ సహకారంతో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లేటి దామోదర్‌గుప్త హాజరై తెలంగాణ వీర పురస్కారాలను టిఎన్జీఓ నేత దేవీప్రసాద్‌తో పాటు మరికొందరికి అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి పూర్ణిమ, వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, తాటికొండ పట్టాభి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సీల్‌వెల్ సినీ సుస్వరాలు' పేరుతో గాయనీ ఆమని నేతృత్వంలో చంద్రతేజ, రాజన్ పాల్గుల, పి.సుభాష్, శ్రీనివాస్ తదితరులు అద్భుత గానం అందరిని సంగీత సాగరంలో తేలియాడించింది. 1969లో తెలంగాణ తొలి పోరాటంలో ఎందరో మృతి చెందినా రాష్ట్రసాధన జరగలేదని, మలి పోరాటం కెసిఆర్ నాయకత్వంలో గాంధీజీ మార్గంలో అహింసా మార్గం ద్వారా రాష్ట్రం ఏర్పడిందన్నారు.



యూసుఫ్‌గూడ వెంకటగిరిలో మేరాభూత్ సబ్సే మజ్బూద్ ప్రధానమంత్రి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షిస్తున్న నియోజకవర్గం బిజెపి నాయకులు

## వెంకటగిరిలో మేరాభూత్ సబ్సే మజ్బూద్

యూసుఫ్‌గూడ, జూన్ 27, ప్రభాతవార్త : మేరా భూత్ సబ్సే మజ్బూద్ కార్యక్రమం ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోదీని దేశవ్యాప్తంగా ప్రజలు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగిందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, బడుగు సతీష్‌లు అన్నారు. మంగళవారం మధ్య ప్రదేశ్ రాష్ట్రం భూపాల్ రాజధానిలో జరిగిన మేరాభూత్ సబ్సే మజ్బూద్ కార్యక్రమాన్ని యూసుఫ్‌గూడ వెంకటగిరిలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వెంకటరావు, నాగరాజు, చంద్ర శేఖర్, సందీప్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై డిసిని కలిసిన మాజీ కార్పొరేటర్



ఎర్రగడ్డ సమస్యలపై డిసి రమేష్‌ని కలిసి సమస్యలు వివరిస్తున్న మాజీ కార్పొరేటర్ మహ్మద్‌షరీఫ్

యూసుఫ్‌గూడ, జూన్ 27, ప్రభాతవార్త : ఎర్రగడ్డలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కోరుతూ ఎర్రగడ్డ మాజీ కార్పొరేటర్ మహ్మద్‌షరీఫ్, డిసి రమేష్‌ను కలిసి వినతీ పత్రం ఎర్రగడ్డలోని ఓవైసి గ్రౌండ్‌లో పార్కు, ఆటస్థలం, వాకింగ్ ట్రాక్, తదితరవి ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి తగిన విధంగా ఏర్పాట్లు చేద్దామని పేర్కొన్నారు.

## కష్టపడి పనిచేసే వారికి సమాజంలో తప్పకుండా గుర్తింపు



జి.జి.వై.ఎఫ్ చైర్మన్ గద్దం శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

బేగంబజార్, జూన్ 27 ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ, పిజి ఉచిత విద్యను అందిస్తున్న గద్దం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గద్దం శ్రీనివాస్ యాదవ్‌ను (సిబా) ఇండియా బిజినెస్ అవార్డు అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కష్టపడి పనిచేసే వారికి సమాజంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ముఖ్యంగా విద్యా ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా బతకవచ్చునన్నారు.

## బూత్‌స్థాయి కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమం 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్'



ప్రధాని ప్రసంగాన్ని వీక్షిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, జూన్ 27 ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మధ్యరాష్ట్రంలో ప్రారంభించిన 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్' కార్యక్రమాన్ని గాంధీనగర్ డివిజన్‌లో బూత్‌స్థాయి కార్యకర్తలతో కలిసి స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ ప్రత్యక్షప్రసారంగా ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 10లక్షల మంది కార్యకర్తలు భాగస్వాములు కావడం దేశచరిత్రలోనే మొట్టమొదటిసారి అని కార్పొరేటర్ పావనీ వినయకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు శ్రీకాంత్, సత్తిరెడ్డి, ప్రకాశ్ యాదవ్, నవీన్‌కుమార్, నరసింహా, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బక్రీద్ పండగ సందర్భంగా ముస్లీంలకు గార్బేజ్ కవర్లను పంపిణీ చేయాలని శానిటరీ సిబ్బందికి అందజేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

## ముస్లీంలకు గార్బేజ్ కవర్ల పంపిణీ చేసిన మేయర్

నార్సింగి, జూన్ 27 ప్రభాతవార్త : ముస్లీంలు భక్తితో జరుపుకునే బక్రీద్ పర్వదినంను పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నుంచి గార్బేజ్ కవర్లు పంపిణీ చేశామని మేయర్ బి.మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ సిబ్బందికి ఈ కవర్లు అందజేశామని, వారు ముస్లీం ఇళ్లకు వెళ్లి పంపిణీ చేస్తారని వివరించారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ఇళ్లల్లో వెలువడే జంతు వ్యర్థాలను బయట రోడ్లపైగాని, మోరీల్లో గాని వేయకుండా గార్బేజ్ కవర్లలోనే వేయాలని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పరిశుభ్రతకు బండ్లగూడ కార్పోరేషన్‌లో అధిక ప్రాధాన్యతనిస్తున్నామని వివరించారు. శానిటేషన్ సిబ్బంది సైతం పరిసరాల పరిశుభ్రతను చాలెంజింగ్‌గా తీసుకొని పని చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా మాకు సహకరించాలని, ఇళ్లను శుభ్రం చేసుకొని, చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త ఆటోలలోనే వేయాలని సూచించారు. మన కోసం మనం ఏర్పాటు చేసుకున్న నిబంధనలు మనమంతా స్వచ్ఛందంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ అధికారులు నరేష్, రవికుమార్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

### ఇఫ్లూ విసిగా పదవీ కాలాన్ని పొడిగించొద్దు

సైఫాబాద్, జులై 27 ప్రభాతవార్త: ప్రపంచలో ప్రసిద్ధిగాంచిన ఇఫ్లూ లో గత ఆరు సంవత్సరాలుగా వైస్-చాన్సలర్‌గా కొనసాగుతున్న ప్రొఫసర్ ఇ.సురేష్‌కుమార్ పదవీ కాలాన్ని పొడిగించరాదని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి (టి-జెఎసి) డిమాండ్ చేసింది. సురేష్‌కుమార్ అక్రమంగా వీసీ హోదాలో అధికార సమావేశాలను నిర్వహిస్తూ తనకు లేని అధికారాలను చెలాయిస్తూ ప్రభుత్వ వ్యవస్థలను అపహాస్యం చేస్తున్నారని టి-జెఎసి రాష్ట్ర కన్వీనర్ ఎం.వేణు మంగళవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఇఫ్లూ విద్యార్థులను, సిబ్బందిని మోసం చేస్తున్నారని, తక్షణమే ఆయన్ని పదవీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆయన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించాలని కోరారు.

## అంబర్‌పేటలో పేదలకు డబుల్ బెడ్‌రూంలు నిర్మించి కేటాయించాలి



ధర్నాలో మాట్లాడుతున్న మహేందర్

హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలో అనేక ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్నప్పటికి పేదలకు మాత్రం జానెడు జాగా ఇవ్వడం లేదని కెవిపిఎస్ నగర నాయకుడు మహేందర్ ఆరోపించారు. అంబర్‌పేట నియోజవర్గ ప్రజలకు డబుల బెడ్‌రూం ఇళ్ళు కట్టివ్వాలని అనేక సార్లు ఎంఆర్ఓ, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినా, వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోలేదని ఆరోపించారు. ముసరాంబాగ్‌లోని మూసి పరివాహక ప్రాంతంలో నూతనంగా వేస్తున్న 100 ఫీట్ల రోడ్డు ప్రాంతంలో ఉన్న 50 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్, శివారు ప్రాంతాలలో ప్రభుత్వం 80 వేల ఇళ్ళ నిర్మాణం చేపట్టిందని, ఒక్కొక్క నియోజకవర్గానికి 4 వేల ఇళ్ళు కేటాయిస్తామని ప్రకటించిందని, కాని ఈ సేవల్లో మూడున్నర లక్షలకుపైగా పేదలు దరఖాస్తులు చేసుకున్నారని ప్రభుత్వం ఇంతవరకు ఇళ్ళు కేటాయించలేదని ఆరోపించారు. 60 గజాల స్థలంలో గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నవారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న స్థలాల్లో డబుల్ బెడ్‌రూంలు నిర్మించి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిఐటియు నాయకులు జి.రాములు, బి.సుబ్బారావు, జాబ్బార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గడప గడపకు వెళ్లి ప్రజలను చైతన్యం చేస్తున్నాము : జ్ఞానేశ్వర్



గంధంగూడలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలని ప్రజలను కోరుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నార్సింగి, జూన్ 27 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని గడప గడపకు వెళ్లి ప్రజలను కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలని చతన్యవంతులను చేస్తున్నామని పీసీసీ ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి నాయకత్వంలో గంధంగూడలోని కిష్టారెడ్డి నగర్, కర్బిల్‌హోమ్, డ్రీమ్‌హోమ్స్, పాత గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే సంక్షేమ పతకాలు అట్టడుగు వర్గాలకు అందుతాయని ప్రచారం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, ఇళ్లపట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పతకాలను మళ్లీ అమలు కావాలంటే హస్తానికి అధికారంలోకి తేవాలని కోరామన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒకటేనని, రాష్ట్రంలో, కేంద్రంలో ప్రజా వ్యతిరేఖ విధానాలు అమలు చేస్తూ పేద ప్రజల నడ్డీ విరుస్తున్నారన్నారు. ఈ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాలంటే, పేదలకు మేలు చేసే సర్కారు రావాలంటే ప్రజలందరూ చెయ్యిగుర్తుపైనే ఓట్లు వేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి కాంగ్రెస్‌ను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కేసీర్ పాలన పట్ల విగిసిపోయిన ప్రజలు ఏ ఇంటికి మేము వెళ్లినా సాదరంగా ఆహ్వానించి, అండుగా ఉంటామని మాట ఇస్తున్నారని జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.బ్లాక్ అధ్యక్షులు నవీన్, సంజీవరెడ్డి, కార్పోరేటర్ శ్రీనాథ్‌రెడ్డి(మిట్టు), నాయకులు ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, అధ్నాన్ సిద్దిఖీ, విష్ణు, లక్ష్మణ్, వేణుగపల్, ప్రవీణ్, రమేష్, రాజేష్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1న కలెక్టరేట్, ఎమ్మార్వో, ఆర్డీఓ కార్యాలయాల ముట్టడి

**ఎంపి.ఆర్.కృష్ణయ్య**



ముట్టడిపోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ తదితరులు

హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: ఇంజనీరింగ్ ,డిగ్రీ,పిజి తదితర కాలేజీ కోర్సులు చదివే 14లక్షల మంది ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలు 5వేలకోట్లు విడుదల చేయాలని, అలాగే పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్ పెంచాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కాచిగూడలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై జూలై 1న జరిగే కలెక్టరేట్, ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాల ముట్టడి పోస్టర్‌ను జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు బడ్జెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని గతరెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులు ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నాయని క్లాసుల నుంచి బయటకు పెంపి ఎండలో నిలబెట్టి అవమానిస్తున్నారన్నారు. అంతేకాకుండా కోర్సులు పూర్తయిన వారికి సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని దీంతో బిటెక్, ఫార్మసీ,ఎంబిఏ ,ఎంసిఏ ,పిజి,డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికేట్లు లేక తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఒవైపు డబ్బులు లేక మరోవైపు సర్టిఫికెట్లు రాక చదువులు మానేసుకునే పరిస్థితిలో బిసి విద్యార్థులు ఉన్నారని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజుల రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేసి, స్కాలర్‌షిప్‌లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నీలం వెంకటేష్, నర్సింహాగౌడ్, సతీష్, నంద గోపాల్, రాజ్‌కుమార్, ఆదిమల్లేష్, నిఖిల్ పాల్గొన్నారు.

## కార్యకర్తల శ్రమను పార్టీ గుర్తిస్తుంది



పధాని మోదీ ప్రసంగాన్ని టివిలో విక్షిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మంగళవారం మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో 'మేరా బూత్ సబ్సే మస్బూత్‌'పై కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని హిమాయత్‌నగర్ డివిజన్‌లో కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, డివిజన్‌లోని బూత్‌ల కమిటిల కార్యకర్తలు, రాష్ట్ర బిజెపి, నగర నాయకులు వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మహాలక్ష్మీరామన్‌గౌడ్ మాట్లాడుతూ నరే ంద్రమోదీ తెలియజేసిన విధంగా బూత్ కమిటిల కార్యకర్తలు కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తల శ్రమను పార్టీ గుర్తిస్తుందని ఆమె స్పష్టచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జి.రామన్‌గౌడ్, బూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అనుబంధ కమిటీల నియామకం

ధర్నాచౌక్, జూన్ 27, ప్రభాతవార్త: టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అనుబంధ కమిటీలైన తెలుగుయువత కమిటీ, తెలుగు మహిళ కమిటీ, బీసీ సెల్ కమిటీలను అధ్యక్షులు పి.సాయిబాబా ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు. తెలుగు మహిళ కమిటీ అధ్యక్షురాలిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి సి.హెచ్.విజయశ్రీ, ప్రధాన కార్యదర్శిగా రజియాను నియమించారు. తెలుగు యువత అధ్యక్షులుగా సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి శ్యాం, ప్రధాన కార్యదర్శిగా అంబర్‌పేట్ నియోజకవర్గం నుండి రాహుల్ యాదవ్‌ను నియమితులయ్యారని, అదే విధంగా బీసీ విభాగం అధ్యక్షులుగా ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి పి.వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ముషీరాబాద్ నియోజకవర్గం నుండి ఎల్.రవిగౌడ్ నియమితులయ్యారని తెలిపారు.

## విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదవాలి

**చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్**



చార్మినార్,జూన్ 27 ప్రభాతవార్త : విద్యార్థులు మంచి క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఆశించిన రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ అన్నారు.పాతబస్తీ జహానుమాలోని సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ విద్యా రంగంలో తీవ్రమైన పోటీ ఉందని,విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు.కాగా కొత్త విద్యా సంవత్సరానికి ఎంపికైన విద్యార్థుల టీమ్‌లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాను నాయక్ బ్రదర్ యేసు ప్రభహరన్,డైరెక్టర్ బ్రదర్ శౌరెడ్డి,ప్రిన్సిపాల్ బ్రదర్ అంథోనీ,వైస్ ప్రిన్సిపాల్ డేవిడ్ కుమార్,బ్రదర్ ఎడ్వార్డ్,బ్రదర్ పాల్ రాజ్ అంథోనీతో పాటు పలువురు పాల్గొన్నారు.

### ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సందేశం వింటున్న బిజెపి నాయకులు



గోషామహల్,జూన్ 27ప్రభాతవార్త: సామాజిక మార్పులో కీలక పాత్ర పోషించాలని, నిత్యజీవితంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో పాలు పంచుకోవాలనే దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సందేశం ద్వారా ముందుకు వెళ్తామని గోషా మహల్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ లాల్‌సింగ్,అధ్యక్షులు నటరాజ్ నామ్‌దారిలు తెలిపారు.మంగళవారం పోలింగ్ బూత్ భాద్యులతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సందేశం ఇచ్చారు. ఈసందర్భంగా గోషామహల్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ లాల్‌సింగ్,మాజీ కార్పొరేటర్ వై.కుంతం,డివిజన్ అధ్యక్షులు నటరాజ్‌నామ్‌దారిలతోపాటు డివిజన్ అనుబంధ నాయకులు దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పోలింగ్ బూత్‌లకు ఇచ్చిన సందేశాన్ని విన్నారు.



మురికి కాలువ పనులు చేయిస్తున్న పల్లె జితేందర్‌గౌడ్

## మురికి కాలువ మరమ్మతు పనులు వెంటనే పూర్తిచేయాలి

### మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 27, ప్రభాతవార్త :** వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం 11వ వార్డు పరిధిలోని అక్కలబస్తీ నుండి సిద్దిపేట రోడ్డు వరకు గతంలో నిర్మించిన మురికికాలువను ఆయన పరిశీలించారు. నిర్మించిన మురికి కాలువ చాలా పెద్దదని చిన్న తప్పిదం వల్ల ఒక పద్దతిలో నిర్మించకపోవడంతో వర్షం పడినప్పుడు పలు ఇళ్లల్లోని నీరు బయటకుపోవడమే కాకుండా మురికి కాలువలోని నీరు ఇళ్లలోకి చేరుతుందన్నారు. కాగా నిన్న మొన్న కురిసిన వర్షానికి ప్రజలు చాలా అవస్థలు పడ్డారు. ఈ విషయాన్ని కౌన్సిలర్ చిలుక గంగాధర్ కాలనీ వాసులతో కలసి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన వార్డుకు చేరుకుని మురికికాలువను పరిశీలించి జేసీబీ సహాయంతో పనులను ప్రారంభించారు. అంతేకాకుండా మున్సిపల్, శానిటేషన్ సిబ్బందితో పాటు మరి కొంతమంది ప్రైవేటు సిబ్బందిని ఏర్పాటుచేసి సాయంత్రం లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో వర్షాకాలంలో ఎలాంగొ సమస్యలు ఎదురవకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోచమ్మల శంకర్, సిబ్బంది ప్రవీణ్, రమేష్ పాల్గొన్నారు.

## విద్యారంగంలోని మౌలిక సమస్యలు పరిష్కరించాలి



ఎంఈవో కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 27, ప్రభాతవార్త :** విద్యారంగంలోని మౌలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంస్థలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలని, వసతులు లేక విద్యార్థులు విద్యను కొనసాగించాలంటే భయపడాల్సిన దుస్థితి ఈ తెలంగాణ రాష్ట్రంలో కనబడుతుందని అన్నారు. ఆయా విద్యాసంస్థల్లో స్కావెంజర్లను నియమించాలని వారు డిమాండ్‌చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ఎంత పెద్ద ఉద్యమానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శులు సంపత్, దుర్గాప్రసాద్, జోనల్ ఇంచార్జి శివ, మహిళా కన్వీనర్ రాజశ్రీ, భాగ్యలక్ష్మి తదితర ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్



ఇంటింటికి బిజెపిలో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్

**జహీరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి 9 సంవత్సరాలుగా చేస్తున్న దేశ ప్రగతిని వివరిస్తూ మంగళవారం పట్టణంలోని 167, 168, 169 బూత్‌లలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పి.సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా బూత్‌లలో ఇంటింటికి చేరుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై, చేపట్టిన అభివృద్ధిపై కరపత్రాలను అందించి తలుపునకు స్టిక్కర్లు అంటించి రానున్న ఎన్నికల్లో మరోమారు అవకాశం కల్పించాలని, తెలంగణలో ఒకమారు అవకాశం కల్పించి ప్రగతిని ఆస్వాధించాలని సుధీర్‌కుమార్ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పి సుధీర్‌కుమార్, అసెంబ్లి కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, బూతన సభ్యులు మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు అనిత స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు శోభారాణి, ఝరాసంగం మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత పాటిల్, బిజెవైఎం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ అనిల్, సోషల్ మీడియా కన్వీనర్ హరీష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## అతిమ్యాలలో ఉపాధ్యాయులను నియమించాలి



టీచర్లను నియమించాలని ఎంఈఓకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**మనూర్, జూన్ 27, ప్రభాతవార్త:** మండలంలోని అతిమ్యాల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని వినతి చేస్తూ మంగళవారం మండల విద్యాధికారికి గ్రామ సర్పంచ్‌తో కలిసి గ్రామస్థులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబికా నర్సింలు, గ్రామస్థులు మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ఆకర్షితులై తమ చిన్నారులను పాఠశాలలో చేర్పించామన్నారు. పాఠశాలలో ఇద్దరే ఉపాధ్యాయులు అన్ని విషయాలను భోదిస్తున్నారని దీంతో విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి విద్యాప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**ఝరాసంగం, జూన్ 27, ప్రభాతవార్త:** హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రి(నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్సులు) అందచేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ మొరంగిపల్లి జైపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నయ్యలు మాట్లా దుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగా లని సూచించారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ మండల కో-ఆర్డినేటర్ రాయికోటి నర్సింలు, సభ్యులు మోహన్, ఉపాధ్యాయులు తుక్కప్ప, సంగీత, సంతోష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో సత్తా చాటిన మిర్జాపూర్ విద్యార్థులు

**న్యాల్‌కల్, జూన్ 27, ప్రభాతవార్త:** ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం రాయికోడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. న్యాల్‌కల్, రాయికోడ్ మండలాల్లోని విద్యార్థులు ఈ పోటల్లో పాల్గొనగా మిర్జాపూర్(బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధియా, నౌషీన్‌లు ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 5 వేలు, రెండవ స్థానంలోనివారికి రూ. 4 వేలు, మూడవ స్థానం విద్యార్థులకు రూ. 3 వేలు, పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందచేశారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు జులై 4వ తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌బిఐ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### క్విజ్ పోటీల్లో చేర్యాల విద్యార్థులు



ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

**కంది, జూన్ 27, ప్రభాతవార్త:** ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అల్ఫియా, అభినాయలు ప్రతిభ చాటి ఆర్‌బిఐ ప్రతినిధులచే 5 వేల నగదు పురస్కారాన్ని అందుకున్నారు. మండల స్థాయిలో ప్రతిభచాటిన విద్యార్థులకు జులై 4న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆర్‌బిఐ బ్యాంక్ అధికారులు అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు.

### మునిపల్లి విద్యార్థులు...



ప్రతిభ చాటిన విద్యార్థులు బహుమతులు అందుకుంటున్న దృశ్యం

**మునిపల్లి, జూన్ 27, ప్రభాతవార్త:** ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం మునిపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. క్విజ్ పోటీల్లో మునిపల్లి మండలంతో పాటు మొగుడంపల్లి మండలంలోని విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో తలపడ్డారు. ఈ పోటీల్లో అంతారం విద్యార్థులు అభిలాష్, శ్రావణిలు ప్రథమ స్థానంలో, మునిపల్లి పాఠశాల విద్యార్థులు శైలజ, అమీనా అదిబాలు ద్వితీయ స్థానంలో, ఖమ్మంపల్లి పాఠశాల విద్యార్థులు అక్షయ, సంజనలు తృతీయ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు 5 వేలు, రెండవ స్థానం విద్యార్థులకు 4వేలు, తృతీయ స్థానం విద్యార్థులకు రూ. 3 వేల నగదు బహుమతులను అందచేశారు. అలాగే పోటల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్, కెనరా బ్యాంక్ మేనేజర్ సైదులు, సుధాకర్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సాబేర్ అలి, శ్రావణ్‌కుమార్, గోపాల్, మహేందర్, చంద్రశేఖర్, అశోక్‌కుమార్, రమణ, రమేష్, శ్రీరామ్ పాల్గొన్నారు.

### కుర్తివాడ విద్యార్థులు...



కుర్తివాడ పాఠశాల విద్యార్థులు బహుమతులు అందుకుంటున్న దృశ్యం

**పాపన్నపేట, జూన్ 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఫైనాన్స్ లిటరసీ మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఎస్‌బిఐ కొత్తపల్లి మేనేజర్ వినయ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమక్షంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కుర్తివాడ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో, నాగసాన్‌పల్లి పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో, చీకోడ్ లింగాయపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. పోటీల్లో ప్రథమ స్థానం దక్కించుకున్న విద్యార్థులకు 5వేలు, రెండవ స్థానంలో ఉన్న విద్యార్థులకు 4వేలు, తృతీయ స్థానం విద్యార్థులకు రూ. 3వేల చొప్పున బహుమతులు వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమచేయనున్నట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి అంజాగౌడ్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు వేణు, దేవయ్య, నరేందర్, ప్రసాద్‌రెడ్డి, బాల నర్సయ్య, సత్యనారాయణ, మూర్తి, రజాక్, సిఆర్‌పిలు సత్యనారాయణరెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్య సామాగ్రి అందజేత

**నారాయణఖేడ్, జూన్ 27 ప్రభాతవార్త:** విద్యాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం ప్రశంసనీయమని ర్యాకల్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య అన్నారు. మంగళవారం చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ నారాయణ సతీమణి డాక్టరు అరుణ పుట్టిన రోజు సందర్భంగా రూ.10వేల విలువ గల నోటుపుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యాసామాగ్రిని ర్యాకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ర్యాకల్ ఉన్నత పాఠశాల కోసం దాతలు ముందుకు వస్తున్నారని దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఇబ్బందులు తొలుగుతున్నాయన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో కూడా చాలా మార్పు వచ్చిందని చదువే లక్ష్యంగా రాత్రివేళ చదువులతో ముందుకు సాగుతున్నారని వారిని నిరంతరం ప్రోత్సహిస్తున్న దాతలకందరికీ హృదయపూర్వక దన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ చిల్డ్రన్ హస్పిటల్ డాక్టరు నారాయణ, డాక్టరు అరుణ, ఉపాధ్యాయులు హన్మాండ్లు, నర్సింలు, దత్తు, లక్ష్మన్, పాండు, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు

**చిన్నశంకరంపేట, జూన్ 27, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్‌బీఐ బ్యాంకు వారు నిర్వహించిన ఆర్థిక అవగాహన కార్యక్రమంలో వెల్దుర్తి చిన్నశంకరంపేట మండలాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారు నిర్వహించిన పోటీలో మొదటి బహుమతి ఆదర్శ పాఠశాల విద్యార్థులు సాయితేజ, సచిన్ కుమార్, రెండవ బహుమతి కుకునూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు లాస్య, శివాని, మూడవ బహుమతి వెల్దుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాహ్నవి, మదులు నిలిచినట్లు వారు తెలిపారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.5000, రెండవ బహుమతి రూ.4000, మూడవ బహుమతి రూ.3000 రుపాయలను విద్యార్థుల బ్యాంకు ఖాతాలలో జమ చేయనున్నట్లు బ్యాంకు మేనేజర్ అజయ్ తెలిపారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికి ఒక్కొక్కరికి రూ.250 రుపాయలను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నవాజోద్దిన్, ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, నాగరాజు, శివ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



జడ్పీ ఉన్నతపాఠశాలలో ఆర్థిక అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు

**నాగల్‌గిద్ద, జూన్ 27, ప్రభాతవార్త:** మండలంలోని వల్లూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ షాకీర్, మాజీ ఎంపిటిసి సభ్యులు అంజిరెడ్డిలు తమ అనుచరులతో (సుమారు 2వందల మంది) కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి పార్టీ ఖండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనతో విసుగుచెంది అధికారంలోకి రానున్న కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. మునిగే నావలో ప్రయాణించడం ప్రమాదం అని, అందుకు ప్రజా సంక్షేమానికి పాటుపడే కాంగ్రెస్ పార్టీలోకి రావాలని బిఆర్ఎస్ నేతలకు వారు సూచించారు. కార్యక్రమంలోమాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు సుధాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, సర్పంచ్ సంగారెడ్డి, నాయకులు గుండేరావు పాటిల్, అనిల్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

**మునిపల్లి, జూన్ 27, ప్రభాతవార్త:** మల్లారెడ్డిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలను పంపిణి చేశారు. నోటు పుస్తకాలు అందుకున్న చిన్నారుల కండ్లలో ఆనందం కొట్టొచ్చినట్లు కానవచ్చింది. పుస్తకాలు చేత పట్టుకుని తోటి వారితో చిరునవ్వులు చిందిస్తూ సంబర పడ్డారు. కార్యక్రమంలో తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్, గ్రామ సర్పంచ్ శివ జ్యోతి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణీ

**న్యాల్‌కల్, జూన్ 27, ప్రభాతవార్త:** ఎన్ఎఫ్ఎస్ఎం ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల రైతులకు ఉచితంగా విత్తనాలను పంపిణి చేశారు. ముంగి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు మినుము, కంది విత్తనాలను ఉచితంగా అందచేసినట్లు ఏఓ ఎన్ లావణ్య వివరించారు. మండలానికి 18 క్వింటాళ్ల మినుము విత్తనాలు, 14 క్వింటాళ్ల కంది (పిఆర్‌జి 176 రకం), సోయా (డిబిఎస్21) 8 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా అయినట్లు ఏఓ లావణ్య పేర్కొన్నారు.

## గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా ఆంజనేయులుగౌడ్



ఆంజనేయులుగౌడ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న అశోక్‌గౌడ్

**నర్సాపూర్, జూన్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షునిగా నర్సాపూర్ పట్టణానికి చెందిన దుర్గప్ప గారి ఆంజనేయులు గౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడిగా ఆంజనేయులుగౌడ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. కాగా ఉపాధ్యక్షులుగా అశోక్‌గౌడ్, రాజాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా గణేష్, కార్యదర్శులుగా నరేష్, అశోక్, అధికార ప్రతినిధిగా ఏపూరి రాజాగౌడ్, అనిల్, కోశాధికారిగా బిక్షపతిగౌడ్, ప్రచార కార్యదర్శిగా దేవాగౌడ్, యాదగిరిగౌడ్, ఎన్నిక కాగా గౌరవ సలహదారులుగా చంద్రంగౌడ్, సత్యనారాయణగౌడ్, కార్యవర్గసభ్యులుగా రామాగౌడ్, వెంకటేశంగౌడ్, కృష్ణాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, అక్కం శ్రీనివాస్‌గౌడ్, దశరథ్, నిరంజన్‌గౌడ్ ఎన్నికైనట్లు తెలిపారు.

## వరి విత్తనాలు అమ్మకానికి సిద్దం

**నర్సాపూర్ రూరల్, జూన్ 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నత్నాయపల్లిలోగల వ్యవసాయ పరిశోధన స్థానంలో రైతులకు అవసరమైన వరి విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ పరిశోధన స్థానం నత్నాయపల్లి ప్రిన్సిపల్ సైంటిస్ట్ శోభ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నత్నయపల్లిలో వ్యవసాయ పరిశోధన స్థానంలో వానాకాలం వరి పంటలు వేసుకోవడానికి వరి విత్తనాలు అమ్మకానికి సిద్దంగా ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు కేఎన్ఎం 118 దొడ్డు గింజరకం మరియు జెజిఎల్ 24423 దొడ్డు గింజరకం వరివిత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరి విత్తనాల 30 కిలోల బస్తాకు 1200 రుపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. వరివిత్తనాలు కొనుగోలు చేసినవారికి నవతా ట్రాన్స్‌పోర్టు సౌకర్యం ఉంటుందన్నారు. ఆసక్తిగల రైతులు ఈ మేలు రకమైన వరి విత్తనాలను తీసుకొని పంటలు పండించి అధిక లాభాలు పొందాలని ప్రిన్సిపల్ సైంటిస్ట్ శోభ సూచించారు. ఈ విత్తనాలు అవసరం ఉన్నవారు వ్యవసాయ పరిశోధన స్థానం నత్నాయపల్లి ప్రిన్సిపల్ సైంటిస్ట్‌ను సంప్రదించాలని తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, జూన్ 27, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి గ్రామానికి చెందిన చాకలి ఎల్లంగారి సత్తవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట కుకునూరుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు రెడ్డబోయిన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించేందుకు వెళ్లి పరలోకానికి...

**పాపన్నపేట, జూన్ 27, ప్రభాతవార్త:** అనారోగ్యంతో అవస్థలు పడుతూ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న బంధువును పరామర్శించేందుకు వెళ్లి పరలోకానికి చేరిన సంఘటన సోమవారం రాత్రి మండలంలోని యూసుఫ్‌పేట గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... తమ్మయిపల్లి గ్రామానికి చెందిన అంతటి దుర్గయ్య (50) మెదక్ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న తమ బంధువును పరామర్శించి రాత్రికి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై తిరిగివస్తుండగా యూసుఫ్‌పేట గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలైన దుర్గయ్యను స్థానికులు చికిత్స నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోతిరగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడు దుర్గయ్య కుమారుడు శ్యామ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ వివరించారు.

## అమ్మాయి విషయంలో స్నేహితుడిపై దాడి

### -నిందితుడి అరెస్ట్..బైక్ స్వాధీనం

అక్కన్నపేట, జూన్ 27, ప్రభాతవార్త : అక్కన్నపేట మండలం జనగామ గ్రామ శివారులో ఒక అమ్మాయి విషయంలో స్నేహితులు ఇరువురి మధ్య జరిగిన విషయంలో గొడవ స్నేహితునిపై కత్తితో దాడి జరిపి గాయ పరిచిన నిదితుడిని అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ అరెస్ట్ చేసి అతని బైక్‌ను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు తాండ్ర వివేక్ చెప్పారు. ఆయన కథనం ప్రకారం గుడాటిపల్లి గ్రామానికి చెందిన బైరి నరసింహ అనే యువకుడు అతని స్నేహితుడైన వంగ విక్రమ్‌తో మద్యం పేవిస్తూ అక్కడ ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి ఒక అమ్మాయి విషయంలో వాదనలు రాగా ఇది మనసులో ఉంచుకుని సోమవారం సాయంత్రం జనగామ గ్రామ శివారులో కత్తిదాడి జరపగా రక్తగాయలు అయినట్లు ఎస్ఐ వివేక్ తెలిపారు. ఈ విషయంపై మంగళవారం వెహికిల్ తనిఖీ చేస్తున్న క్రమంలో ఈ విషయం బయటకు రావడంతో నరసింహను అదుపులోకి తీసుకుని అతని బైక్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు వివేక్ తెలిపారు.

## గీతమ్‌లో నాలుగేళ్ల డిగ్రీ(హానర్స్) కోర్సులకు శ్రీకారం

**పటాన్‌చెరువు, జూన్ 27, ప్రభాతవార్త:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి (జాతీయ విద్యా విధానం -2020లో భాగంగా) నాలుగేళ్ల డిగ్రీ (హానర్స్) కోర్సులను ప్రారంభిస్తోందని అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి.ఉదయకుమార్ వెల్లడించారు. విద్యార్థులలో అంతర్ విభాగ నైపుణ్యాలను(బహుముఖ ప్రజ్ఞ) పెంపొందించడంతోపాటు ఉపాధిఅవకాశాలను మెరుగుపరచేందుకు నూతన విధానం ఉపకరిస్తుందని మంగళవారం పేర్కొన్నారు. నాలుగేళ్ల కోర్సులో విద్యార్థులకు క్లిష్టమైన సమస్య-పరిష్కారం, విమ ర్శనాత్మక ఆలోచన, భావ ప్రకటనా(కమ్యూనికేషన్) నైపుణ్యాలతోపాటు కళలు(ఆర్ట్స్), మానవీయ శాస్త్రాలు (హ్యుమానిటీస్), మేనేజ్‌మెంట్, సైన్స్‌లోని అంతర్ విభాగ పాఠ్యాంశాలను మేజర్, మైనర్లుగా అభ్యసిం చవచ్చని తెలియజేశారు. గీతం కొత్త లిబరల్ ఎడ్యుకేషన్ (ఉదార విద్య) ప్రకారం, విద్యార్థులు బీఏ, బీబీఏ, బీఎస్సీలలో దేనిలో చేరినా, మొదటి సెమి స్టర్‌లో అంతా ఒకేరకమైన పాఠ్యాంశాలను అభ్యసి స్తారని, రెండో సెమిస్టర్‌లో విద్యార్థులు కావాలనుకుంటే ఈ మూడింటిలో ఒకదాని నుంచి మరో కోర్సుకు మారవచ్చాన్నారు. బీఏలో ప్రవేశం పొందినవారు అందులోనుంచి ఎక్కువ పాఠ్యాంశాలతో (60 క్రెడిట్లు)పాటు కొన్ని పాఠ్యాంశాలను(24 క్రెడిట్లు) బీబీఏ లేదా బీఎస్సీ నుంచి కూడా తీసుకోవచ్చని చెప్పారు. దేశంలోని 19 కేంద్రీయ విశ్వవిద్యాలయాలతో సహా 105 వర్సిటీలు ఈ నాలుగేళ్ల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సును 2023- 24 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నా యని, అందులో గీతమ్ ఒకటని ఆయన చెప్పారు. గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, పార్మశీ, ఆర్కిటెక్చర్, బీ-ఆప్టొమెంట్రీ, పబ్లిక్ పాలసీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, లా, మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారా మెడికల్ వంటి వృత్తివిద్యా కోర్సులను నిర్వహిస్తాం దన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆకర్ష ణీయమైన ఉపకార వేతనాలు (గత ఏడాది దాదాపు రూ.23 కోట్ల స్కాలర్‌షిప్‌లు) ఇచ్చి ప్రోత్సహిస్తాం దన్నారు. గీతం ప్రవేశ పరీక్ష (గాట్-2023) ద్వారా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ తెలిపారు. ఇతర వివరాల కోసం ప్రవేశాల విభాగాధి పతి డాక్టర్.కె.శివకుమార్ 9542424256/59ను సంప్రదించాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి ఎంఎస్ఎస్ఓ చేయూత

**రామాయంపేట, జూన్ 27, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ 2వ వార్డులో వడ్డె పోచవ్వ కొన్ని రోజుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈరోజు వృతి చెందిన విషయం ఎంఎస్ఎస్ఓ సభ్యుల ద్వారా తెలుసుకొని బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇద్దరు అమ్మాయిల పేర్లమీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేపిస్తానని, ఆ కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని మైనంపల్లి రోహిత్ చరవాణి ద్వారా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎంఎస్ఎస్ఓ మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ సాగర్, పట్టణ యూత్ అధ్యక్షుడు చింటు, మేగావత్ పాండు రాథోడ్, బానోత్ సామ్య నాయక్, వడ్డె రాజు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జనుము విత్తనాల పంపిణీ

**సదాశివపేట, జూన్ 27, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల రైతులకు సొసైటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ జనుము విత్తనాలను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటల దిగుబడి అధికంగా వచ్చేందుకు రైతులు ముందుగా జనుము విత్తనాలను నాటుకోవాలని, పలితంగా భూసారం పెరిగి దిగుబడులు పెరుతాయన్నారు. నందికంది సొసైటీకి 250 క్వింటాళ్ల జనుము విత్తనాలు సరఫరా అయ్యాయని, రైతులు విత్తనాలు అందుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుందేన రాజు, సొసైటీచైర్మన్ మనోహర్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు తంట యాదమ్మ కిష్టయ్య, రైతు బంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు సునీత సుధాకర్, పెద్దగొల్ల ఆంజనేయులు, ఆరిఫోద్దిన్, కొండల్‌రెడ్డి, కిసాన్‌సింగ్, నరసింహారెడ్డి, నల్లోల్ల కుమార్, అశోక్, శ్రీనివాస్, శేఖర్, దశరథ్, సిద్దన్న, రాములు, విజయ భాస్కర్‌రెడ్డి, రాము, నర్సింహారెడ్డి, నారాయణ, అంజన్న పాల్గొన్నారు.

## సేవలందిద్దాం.. ఉన్నతంగా జీవిద్దాం



హద్నూర్‌లో మండల కమిటీ నాయి బ్రాహ్మణుల సమావేశం దృశ్యం

**న్యాల్‌కల్, జూన్ 27, ప్రభాతవార్త:** వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ప్రతి నాయిబ్రాహ్మణుడిపై ఉందని సంఘం మండల అధ్యక్షుడు మురారినాయి అన్నారు. మంగళవారం హద్నూర్ గ్రామంలో మండలస్థాయి నాయిబ్రాహ్మణుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయా గ్రామాల్లోని నాయిబ్రాహ్మణ దుకాణాల నిర్వాహకులు హాజరై పలు విషయాలపై చర్చించుకున్నారు. ఉన్నతులుగా ఎదిగేందుకు, ఆర్థికంగా స్థిరపడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించుకున్నారు. ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి అమలుచేస్తున్న పథకాలను ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుల సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మాణిక్‌నాయి, ఉపాధ్యక్షులు తుల్జారాంనాయి, కోశాధికారి అంజయ నాయి, హద్నూర్ కమిటీ అధ్యక్షులు మహేష్ నాయి, బాధ్యులు వెంకట్‌నాయి, రాములునాయి, సంతోష్‌నాయి, నర్సింలు నాయి, లక్ష్మణ్‌నాయి, శివనాయి, క్రిష్ణనాయి, మారుతినాయి, యాదుల్ నాయి, జగ్గనాయి, మల్లేశ్‌నాయి, రాజునాయి, దత్తునాయి పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా ఉంటా

**రాయపోల్, జూన్ 27 ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు అండగా ఉంటానని మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమాద్ అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన ఎండి రంజాన్ బార్య బిపస అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమాద్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులను అందజేసారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంతోష్, గ్రామ కో ఆప్షన్ సభ్యులు షాదుల్, సీనియర్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, ఎండి వాజిత్, గ్రామ యూత్ అధ్యక్షులు రవీందర్, బీఆర్ఎస్వీ అధ్యక్షులు కృపాకర్, సోషల్ మీడియా అధ్యక్షులు అరుణ్, యూత్ అధ్యక్షులు అరుణ్, హరిష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడిలో చేరిన 5 మంది చిన్నారులు

**ఝరాసంగం, జూన్ 27, ప్రభాతవార్త:** బడికి దూరంగా ఉన్న బడీడు చిన్నారులను పాఠశాలలో చేర్పించినట్లు మండలంలోని బొప్పన్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినయ పాటిల్ తెలిపారు. గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో పని చేయుటకు ఇతర ప్రాంతాల ఉంచి వలస వచ్చిన వారి కుటుంబాలను ప్రధానోపాధ్యాయురాలు వినయ పాటిల్ కలుసుకుని చిన్నారులను పాఠశాలకు పంపకుండా పని చెంతకు తీసుకుపోతే భవిష్యత్తులో కలిగే కష్టనష్టాలపై వివరించి, చదువుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు వినయపాటిల్ సూచనలు స్పందించిన తల్లిదండ్రులు తమ 5 మంది చిన్నారులను ముగ్గురిని 1వ తరగతిలో, ఒకరిని 2వ తరగతిలో మరో విద్యార్థిని 3వ తరగతిలో చేర్చుకున్నట్లు పేర్కొన్నారు.



బడీడు చిన్నారులతో మాట్లాడుతున్న హెచ్ఎం వినయ పాటిల్